


**eduresourceza.com**

Downloaded from eduresourceza.com

NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2023

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours | 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 8 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer all the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.
6. It is in your own interest to write legibly and to present your work neatly.

---

Downloaded from eduresourceza.com

IEB Copyright © 2023

Downloaded from eduresourceza.com


## SECTION A

**మొదటి భాగము**

**వ్యాసం – COMPOSITION**

1. **క్రింద ఇచ్చిన ఏదైనా ఒక విషయము మీద 10 నుండి 12 వాక్యములలో వ్రాయండి.**

1.1 నేను చూసిన ఒక విపత్తు

1.2. నేను మరువలేని నాకు వచ్చిన ఒక పీడ కల

1.3 నెల్సన్ మన్ డేల

1.4 నాకు నచ్చిన నా తెలుగు ఉపాధ్యాయురాలు

1.5 నా కుటుంబము

**30 marks**

Downloaded from eduresourceza.com
IEB Copyright © 2023

Downloaded from eduresourceza.com


## SECTION B

## రెండవ భాగము – TRANSACTIONAL

2. **పత్రికలు/పోస్టర్లు/ఎస్.ఎమ్.ఎస్/పట్టికలు**

ఈ క్రింద ఇచ్చిన ఐదు (5) చిన్న నిర్వహించిన మూలము నుంచి మీరు ఏదైనా మూడు (3) విషయములపై వ్రాయండి.

2.1 మీ బడిలో ప్రత్యేకమైన తెలుగు పాటాలు నాలుగు గంటలదాకా పెట్టారు. మీ అమ్మకు ఈ విషయాన్ని చెప్తూ నాలుగు గంటలకు వచ్చి తీసుకొని వెళ్ళమని ఒక ఎస్. ఎమ్. ఎస్ పంపండి. (10)

2.2 మీ పుట్టిన రోజుకు మీ స్నేహితులకు ఒక విందు ఇస్తున్నారు. మీ స్నేహితురాలు ఉమని, ౨౦ వ తేది, నవంబరు నెల, సాయంత్రం నాలుగు గంటలకు లింకు రహదారిలో ఉన్న స్వాదిస్ట్ హోటలులో కలువమని ఒక ఎస్.ఎమ్.ఎస్. పంపు. (10)

2.3 మీ పనివాడు చంటోడిని బజారుకు పంపి ఇంటి వంటకానికి కావలసిన పది వస్తువులను ఒక పట్టికగా వ్రాయండి. అందులో కొలతలను కూడ వ్రాయండి. (10)

2.4 మి పని మనిషి హపినెస్ ని, తేలు కరిచింది. మిరు వైద్యుడు కనకారావు దగ్గరకు వెళ్ళుతున్నారు. మి శ్రీవారు కళాశాల నుండి అమ్మాయి సుమిత్రను తీసుకొని రావటానికి వెళ్ళారు. వచ్చిన వెంటనే అన్నం తిని, మోటారు బండిని తీసుకొని, ఒక ఐదు వందల రాండ్లు ఏ. టి. ఎమ్. తీసుకొని తొందరగా రమ్మని ఒక గమనిక ఉత్తరాన్ని వ్రాసి, తలుపుకు అతికించేందుకు వ్రాయండి. (10)

2.5 మిరు పిచ్చి. పుల్లయ్య తెలుగు కళాశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. వచ్చే మాసము 22వ తారీఖున 40వ వార్సికోత్సవం జరుపుతున్నారు. అందుకుగాను క్రింది విషయములతో ఒక ప్రకటన కాగితమును తయారు చేయండి. సమయం : సాయంత్రం 4 గంటలకు. ప్రవేశం ఉచితం. రాత్రి భోజనలు ఏర్పాటు చేశారు. ఉగాది వేదుకలు, పోటీలు పెట్టారు. అన్ని వివరాలుతో ఒక ప్రకటన కాగితమును తయారు చేయండి. (10)

**30 marks**

Downloaded from eduresourceza.com

Downloaded from eduresourceza.com


## SECTION C

# మూడవభాగము

# సంగ్రహించుట

3. క్రింద ఇచ్చిన వ్యాసమును చదివి, అర్థం చేసుకొని, సంగ్రహించి మూడవ వొంతుకు తగ్గించి వ్రాయండి.

## సత్యమేవ జయతే

ఒక ఊరిలో రాముడు అనే ఒక భీదవాడు ఉండేవాడు. అతను కట్టెలు కొట్టి, దానిని అమ్మి బ్రతికేవాడు. అతను ఎంత కష్టాలు వచ్చినా అబద్ధం చెప్పేవాడు కాదు. ఒక రోజు రాముడిని పరీక్షించుటకు ఒక దేవత వచ్చెను.
రాముడు నది గట్టున ఉన్న ఒక పెద్ద చెట్టును కష్టపడి ఎక్కి ఒక కొమ్మను గొడ్డలితో కొట్టు చుండగా ఆ గొడ్డలి చేయి జారి నదిలో పడిపోయెను. అందుకు ఏమి చేయాలో అర్థం కాక, చింతించుచూ, విచారముగా నదీ తీరములో కూర్చుండెను.
అప్పుడు ఆ దేవత వచ్చి ఎందుకు విచారముగా ఉన్నావు? అని రాముడుని అడిగెను. రాముడు జరిగిన విషయమును చెప్పెను. ఆ దేవత అతని నిజాయితీని పరీక్షించుటకై నదిలో నుండి ఒక బంగారు గొడ్డలిని ఇచ్చెను. రాముడు ఇది నా గొడ్డలి కాదని చెప్పెను. తరువాత ఆ దేవత నదిలో నుండి ఒక వెండి గొడ్డలి తీసిఇచ్చెను. రాముడు ఇది కాదు అనెను. తరువాత మరల నదిలో నుండి ఒక రాగి గొడ్డలిని తీసి చూపించెను. రాముడు ఇది కాదు అని అనెను. తరువాత అసలు గొడ్డలిని తీసి చూపించెను. అప్పుడు రాముడు చాల సంతోషముతో ఇదియే నా గొడ్డలి అని అనెను.
ఆ దేవత రాముడి నిజాయితీని మెచ్చుకొని బంగారు, వెండి, రాగి గొడ్డళ్లిని కూడ ఇచ్చెను. వాటిని అమ్మి రాముడు షంతోషముగా జీవితం గడిపెను.

నీతి: ఎల్లప్పుడు నిజమునే పలుకవలెను.

"తొలకరి చినుకులు-3, తెలుగు వాచకం"

**[10]**

Downloaded from eduresourceza.com
IEB Copyright © 2023

Downloaded from eduresourceza.com


## నాలుగవ భాగము

4. **ఇచ్చిన " తొందర పనికి రాదు" కథను చదివి అడిగిన ప్రశ్నలకు వివరంగా జవాబులు వ్రాయండి.**

## తొందర పనికిరాదు

ఒక గ్రామములో దేవశర్మ అను బ్రాహ్మణుడు ఉండెను. అతనికి చాలాకాలము వఱకును సంతానము కలుగలేదు. ఆయన భార్య పిల్లల కొఱకు చాల సంవత్సరములు దేవుని ప్రార్థించెను. కొంత కాలమునకు ఆమెకు చక్కని కుమారుడు పుట్టెను. ఆ దంపతులు ఆ బాలుని మిగుల గారాబముతో పెంచుచుండిరి.
ఒకనాడు రాజుగారు బహుమతిని పుచ్చుకొనుటకు రమ్మని దేవశర్మకు వర్తమానము పంపిరి. అపుడు ఆయన భార్య ఇంటిలో లేదు. ఆ ఊరిలో ఉన్న తన పుట్టిన ఇంటికి పోయెను. దేవశర్మ పిల్లవానికడ ఉండెను. పిల్లవాడు ఊయలలో నిద్రించుచుండెను.
దేవశర్మ పిల్లవానికి తాను పెంచుచున్న ముంగీసను కాపు ఉంచి, రాజుగారి ఇంటికి వెళ్ళెను. అచట ఆలస్యము అయను. దేవశర్మ మనస్సు అంతయు పిల్లవానిమీదనే ఉండెను. కొంతసేపటికి రాజుగారు దేవశర్మకు బహుమానము ఒసగిరి. దేవశర్మ బహుమానమును పుచ్చుకొనిన వెంటనే అడుగుల తడబడగా ఇంటికి బయలు దేఱెను. ఇంతలో ఒక త్రాచుపాము దేవశర్మ కుమారుడు నిద్రించుచున్న ఊయల త్రాడుమీద ప్రాకుచుండెను. ముంగీస నాగుపామును చూచెను. అది ఒక్కసారిగ ఎగిరి పాము మెడ పట్టుకొని కొరికి చంపెను.
ఆ సమయమునకే దేవశర్మ గుమ్మముకడకు వచ్చెను. అడుగుల చప్పుడు విని ముంగీస యజమానుని చూచుటకు ముందు వసారాలోనికి వచ్చెను. దేవశర్మ ముంగీస శరీరము పైనను, మూతి పైనను నెత్తురు ఉండుటను చూచెను. ముంగీస తన కుమారుడిని చంపి వచ్చుచున్నది అని ఊహించి దేవశర్మ దుఃఖించెను. దేవశర్మ తన చేతిలో ఉన్న కఱ్ఱతో తన కడకు వచ్చిన ముంగీసను కొట్టెను. కన్నులు తేలపైచి, అఱచుచు, ముంగీస వెంటనే చనిపోయెను. దేవశర్మ మిక్కిలి విచారముతో లోనికిపోయెను. పిల్లవాడు ఊయలలో నవ్వుచు ఆటలు ఆడుకొనుచుండెను. ఊయల చెంతనే మరణించిన త్రాచుపాము ముక్కలు పడిఉండెను. ఇది చూచి దేవశర్మ జరిగిన సంగతిని తెలిసికొనెను. తొందరపడి తాను ముంగీసను చంపినందుకు మిగుల విచారించెను.

" ఆంధ్ర సాహిత్య వాచకము - మూడవ తరగతి"

Downloaded from eduresourceza.com

Downloaded from eduresourceza.com


4.1 పై కథను చదివి క్రింద అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

4.1.1 దేవశర్మని రాజుగారు ఎందుకు వర్తమానం పంపారు? (2)

4.1.2 దంపతులు పిల్లల కోరకు ఏమి చేసారు? (2)

4.1.3 దంపతులు ఆ బాలుని ఎలాగ పెంచుచుండిరి? (2)

4.1.4 దేవశర్మ పిల్లవానికి ఎవరిని కాపలా ఉంచెను? (2)

4.1.5 దేవశర్మ కోపముతో ముంగీసను ఏమి చేశెను? (2)

4.2 ఈ క్రింది పదములను సరి చేసి సరిగ్గా వ్రాయండి.

ఉదా : వ ర్మ శ దే → దేవశర్మ

4.2.1 స ం గీ ము (1)

4.2.2 ర రీ శ ము (1)

4.2.3 మ ము య స (1)

4.2.4 మా డు కు రు (1)

4.2.5 చు ము త్రా పా (1)

4.3 ఈ క్రింది వాక్యములు నిజమా/అభద్ధమా?

ఉదా : ఈ కథ పేరు పాము ముంగీస నిజము/అభద్ధము

4.3.1 దేవశర్మకు ఒక కూతురు పుట్టెను నిజము/అభద్ధము (1)

4.3.2 దేవశర్మను రాజుగారు యుద్ధమునకు పంపెను నిజము/అభద్ధము (1)

4.3.3 దేవశర్మ భార్య తిరుపతి కొండకు వెళ్ళెను నిజము/అభద్ధము (1)

4.3.4 పిల్లవాడు ఊయలలో ఏడ్చి, ఏడ్చి ఉక్కిరి బిక్కిరి అయ్యెను నిజము/అభద్ధము (1)

4.3.5 దేవశర్మ ముంగీసను చంపినందుకు చాల ఆనందించెను. నిజము/అభద్ధము (1)

Downloaded from eduresourceza.com
IEB Copyright © 2023
eduresourceza.com

Downloaded from eduresourceza.com


4.4 ఏదైనా ఒక విషయం మీద వ్రాయండి.

4.4.1 వేశవి శెలవులకు, బడి పిల్లలకు పిక్ & పే లో తాత్కాలం ఉద్యోగాలు ఇస్తున్నారు. ఈ క్రింది దరఖాస్తును తెలుగులో పూర్తిచేయండి.

**పిక్ & పేఉద్యోగ దరఖాస్తు విన్నపం → తాత్కాలం**

(a) పేరు :

(b) ఇంటి పేరు :

(c) (i) పుట్టిన రోజు :

(ii) వయస్సు :

(d) తండ్రి పేరు :

(e) తండ్రి వృత్తి :

(f) తండ్రి నెల జీతము :

(g) నీవు చదివే బడి :

(h) తరగతి :

(i) చిరునామా :

(j) సంతకము :

(10)

**OR**

Downloaded from eduresourceza.com

Downloaded from eduresourceza.com


4.4.2 **వ్యాపార ప్రకటణ :**

**మీరు కొత్తగా ఊరగాయల వ్యాపారం మొదలు పెట్టుతున్నారు.**

**ఈ క్రింది విషయములతో ఒక వ్యాపార ప్రకటనను తయారు చేయండి.**

**నాన్నమ్మ ఊరగాయలు, మామిడి తొక్కు, అల్లం, గోంకూర, నిమ్మకాయ, వంకాయ, తక్కాళి,**

**ఉసిరికాయలు, ఇంకా ఎన్నెన్నో రకాలు,కారం మరియు మసాలాలు అన్నీ రోలులో దంచినవే,**

**ఆవాలు నూనెతో తయారు చేసినది, 500 గ్రాముల సీసాలు,**

**సంక్రాంతి సంధర్బంగా మూడు ఊరగాయలు కొంటే ఒకటి ఉచితం.**

**పంపిణీ దార్లు కావలెను.**

**ఊరగాయల ఉమా మహేశ్వర రావు,**

**బట్టల దుకాణం ఎదురుగా**

**నక్కల పాలెం, గుంటూరు.**

(10)
**[30]**

**40 marks**

**Total: 100 marks**

Downloaded from eduresourceza.com
IEB Copyright © 2023